వరంగల్ :

ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు పౌర సరఫరాల కార్పొరేషన్ ద్వారా చేపట్టేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. ప్రభుత్వం సన్నరకం వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తుండటంతో ప్రత్యేకంగా కొనుగోలు చేయనున్నారు. వానాకాలం సీజన్ ప్రారంభంలో నైరుతి నై అంటూ వర్షాలు మొఖం చాటేసినా అల్పపీడనంతో వర్షాలు రైతులకు అశలు పెంచింది. ఆగస్టు, సెప్టెంబరులో కుండపోత వర్షాలతో రైతులు అతలాకుతలమయ్యారు. దిగుబడిపై ప్రభావం కూడా పడింది. జిల్లాలో కొనుగోళ్లు దిగుబడి అంచనాపై ఖరీఫ్ ధాన్యం కొనుగోలు యాక్షన్ ప్లాన్‌ను రూపొందించింది. ప్రస్తుతం వానాకాలం సీజన్‌లో 2.35 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయగా, వరి 1.84 లక్షల ఎకరాల్లో సాగు జరిగింది. జిల్లాలో వానాకాలానికి సంబంధించి 1.84 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా, 4.54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని పౌరసరఫరాల శాఖ అధికారులు అంచనాలు వేశారు. ఇందులో స్థానికంగా ధాన్యం వినియోగించుకోవడం, మిల్లర్లు నేరుగా కొనుగోళ్లు 1.84 లక్షల మెట్రిక్ టన్నులు మినహాయించి మిగతా 2.70 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ ద్వారా కొనుగోలు చేయనున్నారు. ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు అక్టోబరు మూడవ వారంలో వస్తుందని దానికి అనుగుణంగా కొనుగోళ్లు ప్రారంభిస్తున్నారు.


ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శనివారం 11-10-2025 పేజీలు : 8




# వడ్ల కొనుగోళ్లకు సిద్ధం

- సన్నరకం ధాన్యానికి అదనంగా క్వింటాలుకు రూ 500 బోనస్ - జిల్లావ్యాప్తంగా 231 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళిక

## హైకోర్టు స్టే అగ్రవర్ణాల కుట్ర

**రిజర్వేషన్లపై పిటిషన్ వేసిన రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ దహనం**

**బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది**

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరీ రవికృష్ణ గౌడ్**

8 లో..

హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి) : ఓరుగల్లు జిల్లా ఒక్కసారి భగ్గుమన్నది. స్థానిక సంస్థల కోటాలో బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పిస్తూ జారీ చేసిన జీవో 9 పై హైకోర్టు స్టే విధించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో భారీ సంఖ్యలో బీసీ లోకమంతా రోడ్లపైకి వచ్చి హన్మకొండలోని కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ వద్ద రాస్తారోకో, ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.



# వెల్లంపల్లిలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం

**పరకాల,అక్టోబర్ 10, (ప్రజా జ్యోతి) :**
అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐసిడిఎస్ పరకాల, నాగారం సెక్టార్ పరిధిలోని వెల్లంపల్లి గ్రామంలో సూపర్వైజర్ జె. రాణి ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులు, వివక్షలను నివారించి, వారి హక్కులను సమాజానికి తెలియజేయడమే ఈ దినోత్సవ ఉద్దేశమని చెప్పారు. 2012లో మొదలైన ఈ దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి ప్రపంచవ్యాప్తంగా లింగసమానత్వం, బాలికల శ్రేయస్సు కోసం ప్రకటించిందని తెలిపారు. బాలికలు విద్య, పోషణ, వైద్య సంరక్షణ, చట్టపరమైన హక్కులు, రక్షణ, హింస, బాల్యవివాహం తదితర రంగాల్లో ఎదుర్కొంటున్న సమస్యలపై సమాజం అవగాహన కలిగి, వారి అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ అనిత, ఉపాధ్యాయులు రానా, అంగన్వాడీ టీచర్లు మమత, పద్మ, రమ, హేమలత, సుజాత, స్వర్ణతో పాటు తల్లులు, విద్యార్థినులు, చిట్టితల్లులు పాల్గొన్నారు.



# గుడుంబా తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

**ఆత్మకూరు, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):**
గుడుంబా తరలిస్తున్న ఇద్దరిని ఆత్మకూరు పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం ఆత్మకూర్ మండల కేంద్రంలో పెట్రోలింగ్ చేస్తూ పోచమ్మ గుడి సమీపానికి వెళ్ళగా, ఒక హెూండా షైన్ బండిపై నందిగామ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు భూక్యా కళ్యాణి ఆమె భర్త భూక్యా దాసు పోలీసులను చూసి బండిని ఆపి అక్కడినుండి పారిపోవడానికి ప్రయత్నించగా, వారిని పట్టుకొని విచారించగా వారు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇంటి వద్ద గుడుంబా కాచుకొని అమ్ముటకు వారి బండిపై గుడుంబా ప్యాకెట్లను ఒక సంచిలో మరియు ఒక బ్యాగ్లో వేసుకొని తీసుకొని వస్తున్నారు. అవి మొత్తం 25 ప్యాకెట్లుగా ఉండి, ఒక్కొక్క ప్యాకెట్ లో 2 లీటర్ల చొప్పున మొత్తం 50 లీటర్ల లీటర్ల గుడుంబా కలదు. వాటి మొత్తం విలువ సుమారు రూ. 10,000/- ఉంటుంది. నిందితుల బండి సీజ్ చేసి కేసు నమోదు చేసుకొని వారిద్దరినీ జుడీష్యల్ రిమాండ్ కోసం పరకాల మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్టు ఎస్సై తిరుపతి తెలిపారు. నిందితులను పట్టుకున్న ఏఎస్సై రవిందర్ రెడ్డి, కానిస్టేబుల్స్ డి.రమేష్, ,బి. అనిల్ రెడ్డి, సి హెచ్ .రమాదేవి లను సిఐ సంతోష్ అభినందించారు.



# నరకాసుర వధ ఉత్సవ కరపత్రాల ఆవిష్కరణ

**వరంగల్ సిటీ, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** నరకాసుర వధను తిలకించిన తర్వాతనే దీపావళి పండుగ నోములు జరుపుకుంటే పుణ్యప్రదమని వేద బ్రాహ్మణులు తెలిపారని నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. శుక్రవారం ఉర్సు ప్రతాప్ నగర్ లో నరకాసుర వధ ఉత్సవం కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఈ నెల అక్టోబర్ 19 వ తారీఖున జరుగు నరకాసుర ఉత్సవాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించాలని అన్నారు. ఉర్సు గుట్ట కుడా ప్రాంగణంలో 58 అడుగుల ఎత్తుతో నరకాసుర విగ్రహానికి బాంబులు అమర్చి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా పేల్చడం జరుగుతుందన్నారు. నరకాసుర వధ ఉత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నరకాసుర వధ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి, కోశాధికారి మరుపల్ల గౌతం, ఉపాధ్యక్షులు దూడే బాల కొమురెల్లి, సహాయ కార్యదర్శి శెట్టి మోహన్, కార్యనిర్వాహక కార్యదర్శులు అన్న కుమారస్వామి, నరసింహా, సతీష్ లు ఉన్నారు.




# చోరీలకు పాల్పడుతున్న ఇంటర్ విద్యార్థితో సహా ఇద్దరు అరెస్ట్

**ఆత్మకూరు, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):**
ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితుల్లో ఒక మైనర్ తో సహా ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేయగా వీరి నుండి 10గ్రాముల బంగారం, 13వేల రూపాయల నగదు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసినట్లు పరకాల ఏసీపీ సతీష్ బాబు వెల్లడించారు. కటాక్షపూర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ఒక టూ వీలర్ బండి పై వస్తూ పోలీసులను చూసి వెనకకు తిరిగి పారిపోతుండగా అనుమానం వచ్చి వెంబడించి పోలీసులు పట్టుకున్నారు. హనుమకొండ జిల్లా గోపాలపూర్ కు చెందిన పాశం ప్రణీత్, భీమారం ఇన్స్ పైర్ జూనియర్ కాలేజ్ విద్యార్థి సరిగొమ్ముల లియోన్ స్ఫూర్జన్ రాజ్ (స్వ స్థలం జమ్మికుంట, కరీంనగర్) లు జల్సాలకు మరియు మద్యం త్రాగడానికి అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో టెంపుల్ లలో దొంగతనం చేయాలనుకొని తేదీ 04.06.2025 రోజున వీరిద్దరూ తన్నిముట్టి సాయి తో కలిసి ఆత్మకూర్ మండలం లోని గూడెప్పాడు లోని రామాలయం టెంపుల్ లో నగదు రూ. 1,000/- మరియు రాముల వారి వెండి జంజరం, మరియు రెండు బంగారు గంటె పుస్తెలు వాటి మొత్తం విలువ



రూ. 28,000/- దొంగతనం చేశారు. అదే విధంగా 24.06.2025 రోజున మళ్లీ వీరు ముగ్గురు కలిసి దుగ్గొండి మండలం లోని గిర్ని బావి వద్ద గల ఒక వైన్ షాప్ లో వెంటీలేటర్ కు ఉన్న గ్రిల్స్ ను కూడా పగులగొట్టి లోపలికి వెళ్ళి అందులో కౌంటర్ లో ఉన్న చిల్లర డబ్బులు సుమారు రూ. 12,000/- మరియు అంధులో గల మద్యం బాటిల్లు దొంగతనం చేసినట్టు పోలీసులు వెల్లడించారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్టు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఏసిపి సతీష్ బాబు కేసులో ప్రతిభ కనబర్చిన హెడ్ కానిస్టేబుల్ కుమార స్వామి, కే. శ్రీనివాస్ లను అభినందించారు.

# కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి

**శాయంపేట అక్టోబర్ 10 ప్రజా జ్యోతి :**
కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగర సాంబయ్య అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ డబ్ల్యూ ఎస్ 10 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పుడే 60 శాతానికి రిజర్వేషన్లు చేరాయనిప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం అని గొప్పగా చెప్పుతున్న మనముప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఆరు శాతం ఉన్న అగ్రకులాలకు ఏలాంటి కమిషన్ లేకుండా ఏ పోరాటం చేయకుండానే బంగారం పళ్లెంలో 10



శాతం రిజర్వేషన్లుఅనాలోచితంగాఅమలు చేశారని అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలలో విద్యా ఉద్యోగ మరియు రాజకీయాలలో బీసీలకు అవకాశం దక్కకుండా అడ్డుకోవడం ఇది న్యాయమేనా అని ప్రశ్నించారు. బీసీలకు అన్ని రాజకీయ పాలితపార్టీలు ద్రోహము చేస్తున్నాయని తెలిపారు. భారతదేశంలో బీసీలందరూ ఏకతాటిపై రావాలని భవిష్యత్తులో ద్రోహం చేసిన పార్టీలను భూస్థాపితం చేయాలన్నారు. ఇప్పటికైనా రిజర్వేషన్ పెంపును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ చేస్తూ తక్షణమే పార్లమెంటును సమావేశ పరచాలని డిమాండ్ చేశారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటికి 'బాకీ కార్డు'

**ఆత్మకూరు, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):**
బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలంలో ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణి చేశారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటికి వెళ్లి బాకీ కార్డులు పంపిణి చేశారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం శుక్రవారం ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాలలో 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఇంటింటికి అందజేసే కార్యక్రమం జరిగింది. అందులో భాగంగా పెద్దాపూర్, అక్కంపేట, గ్రామాల్లో జరిగే కార్యక్రమానికి ఆత్మకూరు మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి హాజరై మాట్లాడుతూ.. మేము మీకు ఇచ్చే కాంగ్రెస్ బాకీ కార్డు లో ఉన్న ప్రతీ నయాపైసాతో సహా మీకు రావాలని, హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ నాయకులను నిలదీసి అడగాలని పిలుపునిచ్చారు. మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు



కుమారస్వామి మాట్లాడుతూ ..బిసి లకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్లో హామీ ఇచ్చి మన రాష్ట్ర పరిధిలో కాదని తెలిసి కూడా జీవో నెంబర్ 9 ను తీసి బిసి లను మోసం చేసారని, 56 సార్లు డిల్లీ పోయిన రేవంత్ రెడ్డి 57వ సారి పోయి రాహుల్ గాంధీ తో పార్లమెంట్ లో బిల్లు పెట్టించే విదంగా ఒత్తిడిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు కాంతాల కేశవరెడ్డి, బొళ్లబోయిన రవియాదవ్, సావురే రాజేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షుడు బత్తిని వంశీ గౌడ్, ఆయా గ్రామాల అధ్యక్ష, కార్యదర్శిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తోట సుధాకర్ ను పరామర్శించిన జర్నలిస్టులు

**పరకాల, అక్టోబర్ 10,(ప్రజా జ్యోతి):**
టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి, ప్రజాపక్షం ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ఇంచార్జ్ తోట సుధాకర్ మాతృమూర్తి తోట వెంకటమ్మ ఇటీవల మృతి చెందగా సుధాకర్ తో పాటు వారి కుటుంబ సభ్యులను పలువురు జర్నలిస్టులు పరామర్శించారు. ఈ సందర్భంగా హనుమకొండ



జిల్లా నడికూడ మండలం చౌట్ పర్తి గ్రామానికి చేరుకుని తొలుత తోట వెంకటమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భోజ శ్రీనివాస్ రెడ్డి, దాసరి రమేష్, రామారావు, ఐలయ్య, కొడపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాపాయ స్థితి నుండి రోగిని కాపాడిన వరంగల్ మెడికవర్ హాస్పిటల్ వైద్యులు



**వరంగల్ సిటీ, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** తీవ్రమైన గుండె సమస్యతో ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చేరిన రోగి ప్రాణాలను మెడికవర్ ఆసుపత్రి వైద్యులు కాపాడారు. అతనికి సంబంధించిన చికిత్స వివరాలను శుక్రవారం ఆసుపత్రి వైద్యులు ఏర్పాటు మీడియా సమావేశంలో వెల్లడించారు. వాజేడు మండలానికి చెందిన రాజారావు(51) అనే రోగి తీవ్రమైన గుండె సంబంధిత సమస్యలతో వరంగల్ మెడికవర్ హాస్పిటల్‌కు వచ్చారు. దీర్ఘకాలం ధూమపానం చేసే ఈ రోగి గుండె వేగంగా కొట్టుకోవడం మరియు మూర్ఛ వంటి లక్షణాలతో ఇతర ఆసుపత్రికి వెళ్ళగా, ఈసీజీలో మోనోమార్ఫిక్ వెంట్రిక్యులర్ టాకీకార్డియా ఉన్నట్లు తేలింది. రోగిని మెడికవర్ హాస్పిటల్‌లోకి తీసుకొచ్చేసరికి, పల్స్ 220 బిపిఎం, రక్తపోటు 60 సిస్టాలిక్‌గా నమోదైంది. రోగి కార్డియోజెనిక్ షాక్‌లో ఉన్నాడు. వెంటనే డా. సంతోష్ మొదాని, కన్సల్టెంట్ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, మరియు డా. లక్ష్మీ దీపక్, కన్సల్టెంట్ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్,డా. సుష్మ ప్రియాంక కన్సల్టెంట్ ఎమర్జెన్సీ మెడిసిన్ నేతృత్వంలోని వైద్య బృందం సింక్రొనైజ్డ్ డీసీ కార్డియోవర్షన్ చేసి రోగిని సాధారణ గుండె తాకిడికి (సైనస్ రిథమ్) తీసుకవచ్చారు. ఈకో టెస్ట్‌లో గుండె విస్తరించి ఉండటం మరియు ఎడమ వెంట్రికల్ పనితీరు తీవ్రంగా తగ్గిపోవడం గుర్తించారు. కోరోనరీ యాంజియోగ్రఫీలో మాత్రం రక్తనాళాలు సాధారణంగా ఉన్నట్లు తేలింది. సరైన చికిత్సతో రోగి షాక్ మరియు కిడ్నీ సమస్య నుండి పూర్తిగా కోలుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా ఉండేందుకు రోగికి ఏఐసీడి (ఆటోమేటిక్ ఇంప్లాంటబుల్ కార్డియోవర్టర్ డీఫిబ్రిలేటర్) ఏర్పాటు చేయాలని వైద్యులు సూచించారు. డా. సంతోష్ మొదాని మాట్లాడుతూ కార్డియాక్ అరిత్మియా అనేది సడెన్ కార్డియాక్ అరెస్ట్‌కు ప్రధాన కారణాలలో ఒకటి. ప్రారంభ దశలో గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మెడికవర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ నమ్రత మరియు మార్కెటింగ్ హెడ్ హరినాథ్ గుప్తా పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి గ్రామ పంచాయతీ సిబ్బంది ఆర్థిక సాయం



**పర్వతగిరి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామపంచాయతీ సిబ్బంది వడ్డే కుమారస్వామి ఇటీవల అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న మండలంలోనిఅన్నిగ్రామ పంచాయతీల సిబ్బందిలు మరియు సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు కలిసి కుమారస్వామి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నగరకంటి రామ్ చందర్ మాట్లాడుతూ కుమారస్వామి అకాల మరణం మమ్మల్ని కలిచివేసిందని మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ సిబ్బందులకు ఎవరికైనా ఏమైనా జరిగిన పంచాయతీ సిబ్బంది సమస్యల పైనా ముందుండి పోరాడేవారని అన్నారు. **రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణః**గ్రామ పంచాయతీ సిబ్బందుల సమస్యలపరిష్కారానికి ఈనెల 24,25తేదిలలో మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న రాష్ట్ర మహాసభ వాల్ పోస్టర్ ను పర్వతగిరి మండల కేంద్రములో మండల అధ్యక్షులు సిఐటియు అనుబంధ సంస్థల నాయకులతో కలిసి పర్వతగిరి గ్రామ పంచాయతీ ఆవరణలోఆవిష్కరించారు. సందర్భంగా ఆ సంఘం బాధ్యులు మండల అధ్యక్షుడు నగర కంటి రామచందర్ మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది హక్కుల కోరకు జరిగే మహాసభను గ్రామ పంచాయతీలలో పనిచేసే ప్రతి కార్మికులు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రజిని బాబు కార్యదర్శి రాజసాగర్, మహిళా కన్వీనర్ గజ్జల మౌనిక, రాపాక భాష ,ప్రభాకర్, మహేందర్, వెంకన్న ,సురేష్, శ్రీకాంత్, ఎల్లయ్య ,కనకయ్య,సోమయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరాల్సిందే

**- టిఆర్పీ జిల్లా నాయకుడు రవి పటేల్- భూపాలపల్లిలో ధర్నా, రాస్తారోకో**

**- లీడర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు**





**భూపాలపల్లిటౌన్, ప్రజా జ్యోతి ,అక్టోబర్ 10ః** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరాల్సిందేనని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పీ)జిల్లా నాయకుడు రవి పటేల్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త బంద్ లో భాగంగా పార్టీ జిల్లా నాయకులు రవి పటేల్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా, రాస్తారోకో చేశారు. అంతకుముందు నాయకులు, కార్యకర్తలు కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న విషయాన్ని గమనించిన ఎస్సై సాంబమూర్తి ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తమ సిబ్బందితో వెళ్లి ధర్నా చేస్తున్న నాయకులను బలవంతంగా లాక్కెళ్లి, అదుపులోకి తీసుకుని వదిలేశారు. ధర్నా సందర్భంగా టిఆర్పీ జిల్లా నాయకుడు రవి పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను అణిచివేయడానికి పెద్ద మొత్తంలో పోలీసులను మోహరించి ఉద్యమాన్నిఅణిచివేసే విధంగా కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. ఏం జరిగినా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడేది లేదన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇచ్చే వరకు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్,బిజెపి పార్టీలకు బీసీలపై చిత్తశుద్ధి లేదని, 42 శాతం రిజర్వేషన్లపై అన్ని పార్టీలు తమ ద్వంద వైఖరిని ప్రకటిస్తున్నాయన్నారు. 64శాతం ఉన్న బీసీలు తమ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ఉద్యమ తరహాలో మరో ఉద్యమం చేయవలసిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ 9లో ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురాకుండా దొంగ కారణాలు చెప్పి వెనకబడేస్తున్నారని విమర్శించారు. అన్ని పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో లేదని, కావున ప్రజలంతా కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి నేతలను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్పీ జిల్లా నాయకులు కరుణాకర్, చంద్రశేఖర్, సంతోష్, శ్రీను, వెంకన్న, సమ్మయ్య, నవీన్, అక్షయ్, సన్నీ, శంకర్రావు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను అతి త్వరగా పూర్తి చేయాలి

**-ఆహ్లాదకరంగా బతుకమ్మ కుంట-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** బతుకమ్మ కుంటను వినియోగంలోకి తీసుకవచ్చేందుకు అభివృద్ధి పనులు అతి త్వరగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి బతుకమ్మ కుంటలో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోటి 50 లక్షల రూపాయలతో ప్రారంభించిన బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు దాదాపు పూర్తి అయ్యాయని మిగతా పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పంచతత్వ పార్క్, బండ్ ప్లాంటేషన్ పనులను త్వరగా అయిపోతే బతుకమ్మ కుంట ప్రజలకు ఆహ్లాద వాతావరణాన్ని కలిగిస్తుందన్నారు. పార్క్ కి వచ్చే ప్రజలకు, చిన్నారులకు టీ, కాఫీ, స్నాక్స్ లాంటివి అందుబాటులో ఉండేలా ఎస్ హెచ్ జి వారితో ఫుడ్ కోర్ట్ ను ఏర్పాటు చేయాలనీ డిఆర్ డిఓ కి కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదు

**కాంగ్రెస్ అంటేనే మోసానికి ప్రతిరూపం**

**బీసీ రిజర్వేషన్ల మోసం తేటతెల్లమైంది**

**బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు**



**రాయపర్తి అక్టోబర్ 10 ప్రజా జ్యోతిః**కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 42% శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికల నిర్వహించాలి అని మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూసమ్మదు అన్నారు. శుక్రవారం ఆయనవిలేకరులతో మ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల కపట ప్రేమ చూపిస్తుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి అని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో 9తో నాటకం ఆడుతూ చెల్లని జీవో ఇచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుంతే బీసీ కులాలు తిరగబడతారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చుతారని హెచ్చరించారు. బీసీ బిడ్డల నోటికాడి బుక్కను గుంజుకోవద్దని, బీసీ రిజర్వేషన్లతో నయవంచన చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల్లో 6 గ్యారెంటీలతో ఒకసారి మోసం చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి బీసీ రిజర్వేషన్లతో మరోసారి మోసం చేశారని చెప్పారు.

# సంకటహర చతుర్థి సందర్భంగా రుద్రేశ్వర స్వామి వేయిస్తంభాల ఆలయంలో ఉత్తిష్ఠగణపతి అభిషేకం

**హన్మకొండ అక్టోబర్ 10 ప్రజాజ్యోతిః**చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల ఆలయంలో శుక్రవారం సంకటహర చతుర్థి సందర్భంగా సాయంకాలం సమయాన కాకతీయుల యుగానికి చెందిన ఉత్తిష్ఠ గణపతి స్వామికి వైభవంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తుల గ్రహబాధలు తొలగి సుఖశాంతులు కలగాలని ఆకాంక్షిస్తూ గణపతికి గణపతి అధర్వణ శీర్ష మంత్రయుక్త పంచామృతాభిషేకం, నారికేళ జలాభిషేకం, కుంకుమ,హరిద్రా



లేపనాభిషేకంలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లేడు దండలతో అర్చనాధి కార్యక్రమాలు, నివేదన, నిరాజన, మంత్రపుష్పాలు సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. శాంతి, కరుణ, భద్రతల సంకేతమైన ఉత్తిష్ఠ గణపతి స్వామి భక్తులకు అభయమిచ్చి కష్టాలను తొలగిస్తారని వైదికులు తెలిపారు. భక్తులందరూ ఓం గం గణపతయే నమః అంటూ నామస్మరణలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో వైదిక బృందం గంగు ఉపేంద్ర శర్మ, పెండ్యాల సందీప్ శర్మ, గంగు మణికంఠ శర్మ, ప్రణవ్, శ్రవణ్ తదితరులు పాల్గొని అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు.

# అంగన్ వాడి కేంద్రాల పనితీరు మెరుగు పరచాలి

**-సిబ్బంది పనితీరు మెరుగుపరిచేందుకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలి**

**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్10 (ప్రజాజ్యోతి) :** అంగన్ వాడి కేంద్రాల పనితీరు మెరుగు పరచాలని, గర్భిణీలు, పిల్లల హాజరు శాతం పెరగాలని, వైద్యాధికారుల సహకారం తీసుకోవాలని, సిబ్బంది పనితీరు మెరుగుపరిచేందుకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్లో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, పనితీరుపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాల కార్యకలాపాల ప్రగతిని శాఖ అధికారులు, సిబ్బందితో సమీక్షిస్తూ ఆరోగ్యవంతమైన సమాజం కొరకు పునాది లోనే పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నందున 100 శాతం ఫలితాలు ఉండాలన్నారు. హాజరు శాతం పెరగాలని, తగ్గకూడదన్నారు. తగ్గితే అందుకుగల కారణాలు విశ్లేషించి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులకు సామ్, మామ్ లను నమోదు చేసి ఆరోగ్యాల కనుగుణంగా వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. అంగన్ వాడి కేంద్రాలకు సరఫరా చేస్తున్న కందిపప్పు, గ్రుడ్లు, బియ్యం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలన్నారు. క్లస్టర్ వారీగా సమావేశాలు ఏర్పాటుచేసి అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ తీరు మెరుగుపరిచేందుకు అవగాహన పరచాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్.బి.ఎస్.కె. డాక్టర్ అశోక్, సి.డి.పి.ఓ.లు, సూపర్ వైసర్ లు, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ వల్లభాపూర్ పాఠశాల సమస్యలను పరిశీలించిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నాయకులు

**సమాచార హక్కు చట్టం సాధన కమిటీ మండల ఉపాధ్యక్షులు పొన్నబోయిన మధుకర్**



**ఎల్కతుర్తి అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వల్భాపూర్ గ్రామ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో కొనసాగుతున్న ప్రాథమిక సౌకర్యాల లోపాలపై సమాచార హక్కు చట్టం సాధన కమిటీ మండల ఉపాధ్యక్షులు పొన్నబోయిన మధుకర్ శుక్రవారం ప్రత్యక్షంగా పర్యటించారు పాఠశాలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలో బాత్రూంలో పరిస్థితి దయనీయంగా ఉందని వాడకానికి నీటి సరఫరా సరిగా లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రనీ తెలిపారు. బోరు ఉన్నప్పటికీ సరిగ్గాపనిచేయకపోవడంబాత్రూములను శుభ్రం చేయకపోవడం వల్ల చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వ్యాపిస్తుందని ఆయనఆవేదనవ్యక్తంచేశారు. మధుకర్ మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పాఠశాలలోని త్రాగునీటి పారిశుద్ధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులు చర్యలు తీసుకోవాలి ఈ సమస్యలను ఎవరు పట్టించుకోవడం లేదు ఇది చాలా బాధాకరమని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు కూడా తమ సమస్యలను చెప్పినట్లు వివరించారు. బాత్రూములు శుభ్రం చేయకపోవడంతో వాడటానికి వీలు లేకపోవడం నీరు లేక తరగతుల మధ్య విరామ సమయంలో ఇబ్బందులు ఎదుర్కోవడం వంటి పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు ఈ సందర్భంగా మధుకర్ సంబంధిత విద్యాశాఖ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి వల్లభాపూర్ పాఠశాల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ బద్దం సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు కె. శ్రీనివాస్ రెడ్డి, జి. వెంకటస్వామి, టి. వెంకట సుహాసిని, టి. పద్మాలత, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 12న చిన్నారులకు పల్స్ పోలియో కార్యక్రమం

**-కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పల్స్ పోలియో టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం**




**హనుమకొండ అక్టోబర్ 10 ప్రజాజ్యోతిః** హన్మకొండ జిల్లాలోని 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులందరికీ ఈ నెల 12వ తేదీన (ఆదివారం) పల్స్ పోలియో చుక్కలు వేయాలని, పోలియో నిర్మూలనలో ప్రతి తల్లిదండ్రి సహకరించాలని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన జిల్లా పల్స్ పోలియో టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దేశంలో గత 14 సంవత్సరాలుగా పోలియో కేసులు నమోదు కాలేదు. అయితే పక్క దేశాల్లో కేసులు గుర్తించబడుతున్న నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి దేశంలోని 269 జిల్లాల్లో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. తెలంగాణలో హనుమకొండతో పాటు మరో ఐదు జిల్లాల్లో ఈ కార్యక్రమం జరుగనుంది," అని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మున్సిపల్ కార్పొరేషన్, మహిళా శిశు సంక్షేమ శాఖ, అంగన్వాడీ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయులు, మహిళా సంఘ సభ్యులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రచార కార్యక్రమాలు కూడా చేపట్టాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎ. అప్పయ్య మాట్లాడుతూ, బూతుల వద్ద మిస్ అయిన పిల్లల కోసం 13, 14, 15 తేదీల్లో ఇంటింటికి తిరిగి చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 84,301 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి 472 పోలియో బూతులు, 17 ట్రాన్సిట్ పాయింట్లు, అలాగే మొబైల్ బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ బృందాలు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ బూతులు పని చేస్తాయని, ఇటుక బట్టీల ప్రాంతాలు, స్లమ్ ఏరియాలు, తాత్కాలిక వసతి ప్రాంతాలు, మైగ్రేటెడ్ లేబర్ నివసించే ప్రాంతాల్లో కూడా మొబైల్ బృందాలు చురుకుగా పనిచేస్తాయని ఆయన వివరించారు. అలాగే బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో ట్రాన్సిట్ బూతులు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, మున్సిపల్ కార్పొరేషన్ ముఖ్య వైద్యాధికారి డాక్టర్ రాజారెడ్డి, అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్మోహన్ రావు, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ ఇక్తదార్ అహ్మద్, ఇతర విభాగాల అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**



**హన్మకొండ అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు త్వరగా ప్రారంభించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సెర్ప్, డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఖరీఫ్-2025 -26 సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలుపై ధాన్యం కొనుగోలు కమిటీ ప్రతినిధులు, సీసీలు, ఏపీఎం లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించాలన్నారు. వ్యవసాయ అధికారులు జారీ చేసిన టోకెన్ కలిగిన రైతుల వద్ద మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వారు సక్రమంగా పుస్తక నిర్వహణ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా టోకెన్ ఇచ్చిన రైతులకు మాత్రమే గన్నీ బ్యాగులను ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో కనీస సౌకర్యాలు అయిన త్రాగునీరు, నీడ కొరకు షెడ్డు, కరెంటు, లైట్ సౌకర్యము, మహిళా రైతుల కొరకు తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పిపిసి కేంద్రానికి ఇచ్చిన ప్యాడీ క్లీనర్లను అన్నిటిని వాడాలని తెలియజేశారు. అలాగే కమలా పూర్, హసన్ పర్తి మండలాలలో వరి కోతలు మొదలైనందున సోమవారం వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, అడిషనల్ డిఆర్డిఓ వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ డీపీఎం రాజేంద్రప్రసాద్, జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ , జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, అన్ని మండల వ్యవసాయ అధికారులు,అన్ని మండల ఏపీయం లు, సీసీలు, కొనుగోలు కమిటీ పుస్తక నిర్వాహకులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కొయ్యడ లక్ష్మి ప్రభాకర్

**రఘునాథపల్లి,అక్టోబర్ 10( ప్రజాజ్యోతి ):** మండల కేంద్రంలోని చెందిన కడారి ఎల్లయ్య (బంగారి)80 అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబాన్ని మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొయ్యడ లక్ష్మి ప్రభాకర్ శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు. మృతుడు గతంలో స్థానిక గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికుడిగా విధులు నిర్వహించేవాడు ఈ క్రమంలో అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించాడు. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనో ధైర్యాన్ని అందించాలని కోయ్యడ లక్ష్మి ప్రభాకర్ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మినుముల వెంకట్ రెడ్డి,కడారి రవి, బిర్రు సతీష్, కడారి ఐలయ్య,కడారి మహేందర్, శగా శంకర్,కడారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దివ్యాంగుల రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య జన్మదిన వేడుకలు

**వరంగల్ సిటీ, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వికలాంగుల చైర్మన్ ముత్తినేని వీరయ్య జన్మదిన వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ ఆధ్వర్యంలో వరంగల్ ఎంజీఎం సెంటర్ లో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎండి అజీమ్ మాట్లాడుతూ తెలంగాణలోని దివ్యాంగులకు ఏ సమస్య వచ్చిన వారికి అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తున్న దివ్యాంగుల చైర్మన్ ముత్తినేని వీరయ్య ఎన్నెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, అదేవిధంగా మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు. శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అన్నారు. ఇదేవిధంగా అంచలంచలుగా ఎదు. అదేవిధంగా దివ్యాంగులకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ పథకాలలో దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ దివ్యాంగులకు రావలసిన రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయాలని అదేవిధంగా రాజకీయ రిజర్వేషన్ కల్పించుటలో కూడా కృషి చేయాలని ఈ సందర్భంగా కోరడం




జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, మాజీ వికలాంగుల చైర్మన్ కంప వినోద్ కుమార్, రాష్ట్ర సలహాదారులు చదలవాడ లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి బండారి మహేందర్, రాష్ట్ర కోశాధికారి బైల గోపి, వరంగల్ జిల్లా కోశాధికారి దికొండ సాయిరామ్, కార్యదర్శిలు ఎండి సాదిక్, చెన్నూరి మహేష్, నలివెల్ల సతీష్, సుమన్ మొదలగువారు పాల్గొన్నారు.

# గర్ల్స్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10 ( ప్రజాజ్యోతి) :** జనగామ గర్ల్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమము ను ఉద్దేశించి జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాలల డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో అవసరం ఉన్నదని మానసిక సంతోషాన్ని ఇస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ గర్ల్స్ కళాశాల ప్రిన్సిపల్ సునంద, జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ పావని కుమారి.సిడిసి



సభ్యులు, లెక్చరర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మాణ అనుమతి రద్దు చేయాలి

### కలెక్టరేట్ ఎదుట బాధితుల ధర్నా

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** అక్రమంగా పొందిన సెల్ టవర్ నిర్మాణం అనుమతిని వెంటనే రద్దు చేయాలని ధర్మకంచ స్వీపర్ కాలనీవాసులు కోరారు. జనగామ పట్టణంలోని ధర్మకంచా 13వ



వార్డు స్వీపర్ కాలనీ ఖాళీ స్థలంలో ఇల్లు లేకున్నా అక్రమంగా హౌస్ నెంబర్ తీసుకొని అట్టి స్థలంలో నిర్మిస్తున్న సెల్ ఫోన్ టవర్ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్ ఎదుట బాధితులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీపర్ కాలానికి చెందిన బాధితులు పానుగంటి సువార్త, తోకల అన్నపూర్ణ, మారపల్లి ప్రేమలత, స్వప్న, పులి ప్రమీలలు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల క్రితం మున్సిపాలిటీలో ఫోర్త్ క్లాస్ లేబర్ గా పనిచేస్తున్న తమ తల్లిదండ్రులకు ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం కేటాయించి తమకు అప్పగించారని తెలిపారు. ఆనాటి నుండి నేటి వరకు అట్టి స్థలంలో ఇండ్లు నిర్మించుకొని జీవిస్తున్నామని అన్నారు. కానీ ఈ స్థలంలోనే కాలనీ మధ్యలో ఉన్న పులి సుజాతకు చెందిన ఓపెన్ ప్లాట్ ఖాళీ స్థలంలో సెల్ టవర్ నిర్మించుకునేందుకు మున్సిపాలిటీ అనుమతి ఇచ్చిందని అన్నారు. బిల్డింగ్ పైన సెల్ టవర్ నిర్మించుకోవడానికి అనుమతి పొందగా అక్రమంగా ఖాళీ స్థలంలో నిర్మిస్తున్నారని తెలిపారు. ఇట్టి నిర్మాణం అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ విషయంపై జిల్లా కలెక్టర్ రిజ్వాన భాషా షేక్ కు వినతి పత్రం అందజేసి తమ గోడును వెళ్లబుచ్చుకున్నారు. స్పందించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బిల్డింగ్ ల పైన నిర్మించుకోవడానికి మాత్రమే అనుమతులు ఇస్తారని, జనవాసాల మధ్య ఓపెన్ ప్లాట్ లో సెల్ టవర్లు నిర్మించడానికి అనుమతుండదన్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి వెంటనే పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఈ సెల్ టవర్ నిర్మాణ పనులను నిలిపివేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్వీపర్ కాలనీవాసులు మాదారపు సుజాత, తిప్పారపు యాకూబ్, తోకల హరీష్, కోడిశాల హరీష్, బొట్ల శంకర్, చింతల సాయి, తూడి రంజిత్, గంగారపు కిషన్, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ గ్రామాలలో మృతుల కుటుంబలను పరామర్శించిన

### మండల బిజెపి నాయకులు

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్10:** గణపురం మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబ సభ్యులను కలిసారు కొండాపూర్ గ్రామం లో మామిడి మల్లయ్య నగరంపల్లి గ్రామంలో మేకల శైలేందర్ పెద్ది సునీత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందిస్తూ కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశ



పెట్టిన ఎన్ ఎఫ్ బి స్కీమ్ కు అప్లికేషన్ చేసుకొని ఆ కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం పొందాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు డాకూరి కృష్ణారెడ్డి బూత్ అధ్యక్షులు భూక్య హరిలాల్ మండల సీనియర్ నాయకులు గొర్రె రవి మామిడాల మల్లన్న ఇనుగాల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్.రైస్ వెంటనే అందించాలి

### మిల్లర్లను ఆదేశించిన అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) :** సి.ఎం.ఆర్. రైస్ వెంటనే అందించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ ప్రధాన సమావేశపు హల్ లో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని రా మిల్లర్స్ తో రబీ రైస్, 2025-26 ఖరీఫ్ సీజన్ లో వచ్చే ధాన్యం దిగుమతిపై సమావేశం ఏర్పాటు చేశారు. రా మిల్లర్లు ప్రభుత్వం కు పంపవలసిన 2024.25 రబీ బియ్యం వెంటనే అప్పగించాలని ఆదేశించారు. ప్రస్తుత సీజన్ 2025- 26 ఖరీఫ్ లో అందరికి ఆమోదయోగ్యంగా మిల్లర్ల అధ్యక్షులు కోరిన ప్రకారం ధాన్యం కేటాయింపు చేస్తామన్నారు. రామిల్లర్లు అందరు ప్రభుత్వ నిబంధన ప్రకారం బ్యాంకు గ్యారంటీ వెంటనే పౌరసరఫరాల డి.ఎం.కు సమర్పించాలని, మిల్లర్ల అగ్రిమెంట్ కూడా వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిఎస్.ఓ సరస్వతి, ఏసీఎస్ఓ డిఎం, పౌరసరఫరా శాఖ డిటి సీయస్ లు, జిల్లాలోని రామిల్లర్, బాయిల్డ్ మిల్లర్ల అధ్యక్షులు పెద్ది వెంకటనారాయణ గౌడ్, బెల్దే వెంకన్న రామిల్లర్లు పాల్గొన్నారు.



# పిడుగుపాటుకు గురై వ్యక్తి మృతి

**వెంకటాపురం,అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కొండాపురం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది గ్రామానికి చెందిన ముర్రం సమ్మయ్య (46)అను వ్యక్తి గురువారం కొండాపురం గ్రామ శివారులోని చలక సమీపంలో పశువులను మేపుతుండగా మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో వర్షం కురుస్తుండగా ప్రమాదవశాత్తు పిడుగుపాటుకు గురై శరీరం మీద అక్కడక్కడ గాయాలై స్పృహ కోల్పోగా,మృతునికి వరుసకు కొడుకు అయిన ముర్రం విద్యాసాగర్ అను వ్యక్తి మృతుడిని చికిత్స నిమిత్తం చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం భద్రాచలంలోని మిమ్స్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో చనిపోయినాడని వైద్యులు ధృవీకరించారు.ఫిర్యాదారుడు ముర్రం విద్యాసాగర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గానికి 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలి

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్

**పాలకుర్తి అక్టోబర్ 10/ ప్రజా జ్యోతి /** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ వర్గానికి 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలని,కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో కామారెడ్డి లో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా నవీన్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని జీవో 9 తో నాటకం ఆడుతూ చల్లని జీవో ఇచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుంటే బీసీ వర్గాలు తిరుగుబాటు చేస్తారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు 6 గ్యారంటీలతో గెలిచి మోసం చేశారని, బీసీ వర్గాలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికలలో జీవ 9 తో మరోసారి ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్ల నాగిరెడ్డి, పాము శ్రీనివాసు, మాచర్ల ఎల్లయ్య, కర్ణాకర్ రెడ్డి, రాజు మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న ఫోన్లను అందించిన మట్వాడ పోలీసులు




**వరంగల్ సిటీ, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):**
సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా 32 మిస్సింగ్ మొబైల్ ఫోన్లను విజయవంతంగా వరంగల్ మట్వాడ పోలీసులు ట్రేస్ చేసి రికవరీ చేశారు. వరంగల్ ఏ ఎస్ పి శుభం ప్రకాష్ నగ్రాలే, మట్వాడ ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు వారి చురుకైన పర్యవేక్షణలో పోలీస్ కానిస్టేబుల్ మాచర్ల సుమన్ సీఈఐఆర్ సిస్టమ్‌ను సమర్థవంతంగా ఉపయోగించి మిస్సింగ్ మరియు దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను గుర్తించి ట్రేస్ చేశారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను శుక్రవారం యజమానులకు అందజేశారు. అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ ఇంతకుముందు కూడా వరంగల్ పోలీసులు 200 కు పైగా మిస్సింగ్ మొబైల్ ఫోన్లను సాంకేతిక ఆధారిత కృషి ద్వారా ట్రేస్ చేసి వాటిని యజమానులకు తిరిగి అందజేశారు. ప్రజలకు తెలియజేయదలచినది ఏమనగా, మొబైల్ ఫోన్ పోయినప్పుడు లేదా దొంగిలించబడినప్పుడు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు లేదా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో కంప్లయింట్ నమోదు చేయవచ్చు. ఈ పోర్టల్ ద్వారా పోయిన లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను బ్లాక్ చేయడం, దుర్వినియోగాన్ని నివారించడం, మరియు పోలీస్ శాఖ సమన్వయ కృషి ద్వారా తిరిగి పొందడం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ విజయవంతమైన రికవరీ వరంగల్ పోలీసుల సాంకేతిక ఆధారిత పోలీసింగ్, ప్రజాసేవా దృక్పథం, మరియు ప్రజల భద్రత, ఆస్తి పరిరక్షణ పట్ల ఉన్న అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు.

## విద్యుత్ అంతరాయం

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 10**
: రెండవ శనివారం 11-10-2025 రోజు 33/11కేవీ గణపురం, చెల్పూర్, కొండపూర్ సబ్ స్టేషన్ లో విద్యుత్ మరమత్తులు జరుగుతున్నాయి, కావున అట్టి సబ్ స్టేషన్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులకు ఉదయం 9:00 గంటల నుండి మధ్యానం 12:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది, కావున వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ ఏఈ వెంకటరమణ తెలిపారు.

## ఐ సి డి ఎస్ పోషణ అభియాన్ కార్యక్రమం

**అంగన్వాడి సెంటర్ బి1 లో అంబాల విజయ ఆధ్వర్యంలో నిర్వహణ**

**ఎల్కతుర్తి అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ 1 లో శుక్రవారం ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ప్రసన్న మాట్లాడుతూ. పోషణ అనేది పిల్లలు యుక్త వయసుకు బాలికలు గర్భిణీలు బాలింతల్లో పోషకా ఆహార లోపాన్ని నివారించేందుకు భారత ప్రభుత్వం 2018 మార్చి 8న ప్రధానమంత్రి చేత ప్రారంభించిన ఒక ముఖ్యమైన కార్యక్రమమని తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలను పోషకాహార వారోత్సవాలుగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆహారమే ఆరోగ్యం కాబట్టి ఆకుకూరలు పల్లీలు బెల్లం నువ్వులు రాగులు సజ్జలు పాలు గుడ్లు అలాగే కాలానుగుణంగా దొరికే పనులను తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అంబాల విజయ, ఏఎన్ఎం స్వరూపారాణి, ఆశా వర్కర్లు రజిత, సుకన్య, అశ్విని, రూప, జ్యోతి, భాగ్య, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టంతో సుపరిపాలనకు మార్గం

**- జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్**




**వరంగల్ సిటీ, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):**
ఆర్టీఐ ద్వారా ప్రజలకు సుపరిపాలన అందనుందని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. రాష్ట్ర సమాచార కమీషన్ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వరంగల్ జిల్లాలోని పలు జూనియర్ కళాశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తుండగా శుక్రవారం స్థానిక ఏవీవీ జూనియర్ కళాశాలలో పోటీలను పరిశీలించారు. విద్యార్థులకు అవగాహన, చైతన్య కార్యక్రమం నిర్వహించారు. "ఆర్టీఐ ద్వారా సుపరిపాలన" అనే అంశంపై జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల్లో సమాచార హక్కు చట్టం-2005 పై వ్యాసరచన తదితర పోటీలు నిర్వహిస్తున్నట్లు . డిఐఈఓ డా. శ్రీధర్ సుమన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం-2005 అనేది ప్రజలకు సమాచారాన్ని పొందడంలో వజ్రాయుధంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ చట్టం అమల్లోకి వచ్చి 20 సం. పూర్తయినందున ప్రభుత్వం పలు అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. ప్రభుత్వ పరంగా చేపడుతున్న పలు కార్యక్రమాలు, నిధుల కేటాయింపు తదితర అన్ని వివరాలు ఆర్టీఐ ద్వారా పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భుజేందర్, కార్యక్రమ నిర్వాహకులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాస రావు, అధ్యాపకులు అనిత, శ్రీధర్, జి శ్రీనివాస్, ఎస్ సంజీవ, బరుపాటి గోపి తదితరులు పాల్గొన్నారు.

## రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అసమర్ధ పాలనతో ప్రజలకు కష్టాలు

**ధర్మసామాజ్ జిల్లా పార్టీ కార్యదర్శి కండే రవి**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్10:**
గణపురం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ధర్మ సమాజ్ పార్టి భూపాలపల్లి జిల్లా ప్రదాన కార్యదర్శి కండె రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హడావిడిగా ఎన్నికలు నిర్వహించుటకు సిద్ధమైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ 9వ షెడ్యూల్లో పెట్టి న్యాయం చేస్తే మేం స్వాగతిస్తాం. కానీ న్యాయ నిపుణులతో చర్చించకుండా సాధ్య అసాధ్యాయులు అంచనా వేయకుండా ఎన్నికల జీవో తీసుకురావడాన్ని హైకోర్టు స్టె ఇచ్చింది. దీనివల్ల ప్రజలు అధికారులు అసహనానికి గురవుతున్నారు ప్రజాధనం వృధా అవుతుంది ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారింది అసమర్థ పాలనతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు ఇది ప్రజా పాలన కాదు వాయిదా పాలన అని విసిగిపోతున్నారు ఏ పని మొదలుపెట్టిన మధ్యలోనే ఆపేస్తున్నారురైతు రుణమాఫీ అందరికి జరగలేదు. యూరియా సకాలంలో రాలేదు రాజీవ్ యువ శక్తి లేదు ఇందిరమ్మ ఇండ్లు ఇంకా అన్ని గ్రామాలకు అందలేదు బతకమ్మ చీరలు లేవు సకాలంలో ఉద్యోగస్తులకు జీతాలు లేవు ప్రజలకు అవసరమైన ఆయకట్టు రోడ్లు లేవు అనేక రకాలుగా ప్రజలు ఇబ్బంది పడుటకు కారణం మేధావులతో చర్చించిన తర్వాత ప్రభుత్వం సమర్థవంతమైన నిర్ణయం తీసుకోక పోవడమే ఇప్పటికైనా సంపూర్ణ పరిపక్వ నిర్ణయాలతో ప్రజలకు సేవ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రొఫెసర్ నవీన్ కుమార్ జన్మదినం సందర్భంగా స్టడీ మెటీరియల్ వంపిణీ



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్10:**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ పోషకులు, గోశాల నిర్మాణ, నిర్వహణ దాతలు జగిత్యాల వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ జన్మదినం సందర్భంగా ఆల్ ఇన్ వన్, మోడల్ పేపర్లను పదవ తరగతి విద్యార్థినిలకు శుక్రవారం అందజేశారు. మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, బాలికలవసతి గృహం మేట్రిన్ జి మాధవి చేతుల మీదుగా రూ.5 వేల విలువైన స్టడీ మెటీరియల్ ను అందజేశారు. గత 20 సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ జన్మదిన వేడుకలు విద్యార్థి నిల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీలలో నిష్పక్షపాతంగా వ్యవహరించండి

**-ఉపాధి హామీ, గ్రామ కార్యదర్శులతో సమన్వయ సమావేశం -పలు సూచనలు చేసిన ఎంపీడీవో గుండె బాబు**



**కమలాపూర్ అక్టోబర్ 10 ప్రజా జ్యోతి :**
హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల వ్యాప్తంగా 2024 -2025 ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ సామాజిక తనిఖీలను నిష్పక్షపాతంగా ప్రతి ఒక్కరు నిర్వహించాలని కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు అధికారులకు,తనిఖీ బృందానికి సూచించారు. ఎంపీడీవో సమావేశ మందిరంలో పలు శాఖల అధికారులతో సమావేశమై ఆర్థిక సంవత్సరం పనులు పురోగతిపై సమీక్ష నిర్వహించారు. మండలంలో ఈ సంవత్సరం 8 కోట్ల ఎనిమిది లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు నిర్ధారించారు. ఇందుకుగాను లెక్కలను పకడ్బందీగా తనిఖీ చేయాలన్నారు. తనిఖీ చేయు బృందానికి గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది సహాయ సహకారాలు తప్పనిసరిగా అందించాలన్నారు. చెరువు పూడికతీత, క్యాటిల్ షెడ్లు, కాలువలు తనిఖీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పి రంజిత్, ఏపీవో రమేష్, డిఆర్పీలు కళ్యాణ్ శంకర్ ఉపాధి హామీ సిబ్బంది కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం అమలు చేయాలి

**కొడిమ్యాల,అక్టోబర్ 10,(ప్రజాజ్యోతి):**బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించటంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని వెంటనే బీసీ లకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సామాజిక కార్యకర్త బింగి మనోజ్ కుమార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలు,కుల సంఘాలు,యువకుల ఆధ్వర్యంలో బీసీ బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అనాది నుండి బీసీ వర్గాల పైనా చిన్నచూపు కొనసాగుతుందని తెలిపారు.బీసీల 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.



## నేడు పవర్ కట్

**కొడిమ్యాల,అక్టోబర్ 10,(ప్రజాజ్యోతి):**
మండలంపూడూర్సబ్‌స్టేషన్‌పరిధిలోనూడూర్,చెప్యాల,నాచుపల్లి,నర్సింప ులపల్లి,అరెపల్లి,అప్పారావుపేట,గౌరాపూర్ గ్రామాల్లో ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు.. కొడిమ్యాల సబ్ స్టేషన్ పరిధిలోని కొడిమ్యాల,రామకిష్టాపూర్,కొండాపూర్,చింతల్లపల్లి గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు కొడిమ్యాల,పూడూర్ ఏఈ లు రఘునాథ్,నగేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

## ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న వివాహిత

**భర్త జైల్లో ఆర్థిక సమస్యలతో మనస్థాపం**

**మల్యాల ,అక్టోబర్ 10, ప్రజా జ్యోతి:** భర్త జైల్లో ఉన్నాడని, ఒంటరితనం ఆర్థిక సమస్యల తో మనస్తాపం చెంది ఓ వివాహిత ఉరివేసుకున్న ఘటన మల్యాల మండలం నూకపెల్లి అర్బన్ కాలనీలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నూకపల్లి అర్బన్ కాలనీకి చెందిన అన్వర్ బేగం తన భర్త అబ్దుల్ రషీద్ కొన్ని నెలలుగా జైల్లో ఉంటున్నాడని ఒంటరితనం ఆర్థిక సమస్యలతో బాధపడుతూ ఉండేది. గురువారం తన రూములో సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని ఉండడాన్ని గమనించిన కొడుకు మహమ్మద్ అఖిల్ ఉరి నుండి దింపి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. ఆస్పత్రిలో వైద్యులు పరీక్షించి ఆమె మరణించినట్లు నిర్ధారించారు. మృతురాలి కొడుకు అఖిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.



## బిజెపిలో పలువురు చేరిక

**బీర్ పూర్, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి):**
జగిత్యాల నియోజకవర్గంలోనీ జగిత్యాల రూరల్, రాయికల్, బీర్ పూర్, సారంగపూర్ మండలాల పలు గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి భోగ శ్రావణి, జిల్లా నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో జగిత్యాల నియోజకవర్గంలో అత్యధిక స్థానాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ లను గెలిపించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, మాజీ జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, జగిత్యాల రూలర్ మండల్, రాయికల్, బీర్ పూర్, సారంగాపూర్ మండలాల అధ్యక్షులు రమేష్, ఆకుల మహేష్, ఆడెపు నర్సయ్య, రేంటం జగదీష్, జిల్లా కార్యదర్శిలు పాత రమేష్, సాంబరి కళావతి మరియు జిల్లా, మండల పదాధికారులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# హైకోర్టు స్టే అగ్రవర్ణాల కుట్ర

**రిజర్వేషన్లపై పిటిషన్ వేసిన రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ దహనం**

**బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది**

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరీ రవికృష్ణ గౌడ్**






**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి) :** ఓరుగల్లు జిల్లా ఒక్కసారి భగ్గుమన్నది. స్థానిక సంస్థల కోటాలో బీసీలకు 42% రిజర్వేషన్లను కల్పిస్తూ జారీ చేసిన జీవో 9 పై హైకోర్టు స్టే విధించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో భారీ సంఖ్యలో బీసీ లోకమంతా రోడ్లపైకి వచ్చి హన్మకొండలోని కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ వద్ద రాస్తారోకో, ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం జీవో 9 కి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు, హైకోర్టులను ఆశ్రయించిన రెడ్డి జాగృతి సంఘం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బైరీ రవికృష్ణ గౌడ్ బీసీ సమాజాన్ని ఉద్దేశించి మాట్లాడారు. స్వాతంత్రం సిద్ధించినప్పటి నుంచి ఇప్పటివరకు బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి కింది నుంచి పై కోర్టుల వరకు వేదికగా చేసుకుని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని రాష్ట్ర గవర్నర్ ఆమోదించి ఉంటే రాష్ట్ర హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై స్టే వచ్చే అవకాశం లేదన్నారు. హైకోర్టులో జరిగిన వాదన సందర్భంగా అసెంబ్లీలో చేసిన చట్టానికి గవర్నర్ ఆమోదం ఉందా అని రాష్ట్ర హైకోర్టు పదే పదే ప్రశ్నించిందని, ఒకవేళ గవర్నర్ ఆమోదం కనుక బీసీ రిజర్వేషన్లకు ఉంటే రాష్ట్ర హైకోర్టులో స్టే వచ్చేది కాదన్నారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి దక్కడానికి మొదటి నుండి బీసీ సమాజమంతా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ, బీసీ ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ ఎందుకు బాధ్యత తీసుకోలేదన్నారు. బీసీ రిజర్వేషన్లపై బిజెపి గల్లీలో మాట..ఢిల్లీలో మాట వినిపిస్తూ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్లను పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని బిజెపి నాయకులు పదేపదే బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టించారని, బిజెపి నేతలు రాష్ట్ర గవర్నర్ ను కలిసి ఉంటే.. గవర్నర్ సానుకూలంగా నిర్ణయం తీసుకునే వారన్నారు. బీసీల వ్యతిరేక వైఖరిని అవలంబిస్తూనే..బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయడం సిగ్గుచేటన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలాడుతున్నాయని మండిపడ్డారు. ఒక పార్టీపై ఇంకొక పార్టీ నిందలు వేసుకుంటూ బీసీలను బలి పశువులను చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే అగ్రవర్ణాలు చేసిన కుట్రలన్నారు. జీవో 9పై హైకోర్టు స్టే విధించినందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీలంతా రోడ్లపైకి వచ్చి భారీ ఎత్తున రాస్తారోకో ధర్నా, కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ సందర్భంగా రిజర్వేషన్లపై పిటిషన్ రెడ్డి జాగృతి సంఘం దిష్టిబొమ్మను బీసీ నాయకులు దగ్ధం చేశారు. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ...రెడ్డి కులస్తులంతా బీసీ వ్యతిరేకులేనని, బీసీ సమాజమంతా రెడ్డి కులస్తులను బహిష్కరించాలని పిలుపునిచ్చారు, బీసీ రిజర్వేషన్లపై రెడ్డి జాగృతి పిటిషన్లు ఆధర్మమని, బీసీ రిజర్వేషన్లు ధర్మమన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే రాష్ట్రపతి, గవర్నర్ ల వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులను అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు.

లేని యెడల భారతీయ జనతా పార్టీని తెలంగాణలో నామరూపాలు లేకుండా చేస్తామని హెచ్చరించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కేంద్ర నాయకత్వంతో ఢిల్లీలో పోరాటం చేసి బీసీ రిజర్వేషన్లను సాధించేవరకు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ జేఏసీ హన్మకొండ కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్, గడ్డం భాస్కర్, పద్మశాలి సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, వైద్యం రాజగోపాల్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు దాడి మల్లయ్య యాదవ్, మాదం పద్మజదేవి, తమ్మేల శోభరాణి, తడక సుమన్ గౌడ్, పాండవుల సురేష్, వేముల మహేందర్ గౌడ్, తెల్ల సుగుణ, కిషోర్, తంగళ్లపల్లి అరుణ, రమేష్, బూర్గుల ప్రమోద, కామగాని మౌనిక గౌడ్, గొట్టే మహేందర్, కందికొండ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు

## పదవి విరమణ పొందిన హోంగార్డ్‌కు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు




**జగిత్యాల క్రైమ్, అక్టోబర్ 10,ప్రజాజ్యోతి:**

జగిత్యాల జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 40 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న హోంగార్డు అంజయ్య ను శుక్రవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.సుధీర్ఘ కాలంగా పోలీస్ శాఖ లో విధులు నిర్వహించి సేవలు మరువమని అన్నారు.పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు.ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు.